ధారత్నాలు 3

# అంటూవుంటే బద్ధమిత్రులు

ఆ సాయంత్రం గవరయ్యని చంపెయ్యడానికి నిశ్చయించుకున్నాడు హరిశ్చంద్రుడు. పొలంవక్క, చెఱువు గట్టున, మామిడిచెట్టుక్రింద వైకుంఠపాళీ ఆటకి కూర్చుంటారు. కూర్చునేచోట ముళ్ళు పెడతాడు. గవరయ్యకి గుచ్చుకుంటుంది ముల్లు. రక్తం కారుతుంది. తను జేబులోంచి సీసాతీసి మందువేస్తాడు అది మందు కాదు. పాము విషం, చస్తాడు. తీరిపోతుంది.

నెలక్రితం పాములవాడి దగ్గర విషం సీసా సంపాదించాడు. తిరణాల కెళ్ళి వచ్చాడు ఇంక ఆచరణలో పెట్టడం తరువాయి.

గవరయ్య పని పిల్లని పంపించాడు. దాని పేరు కాయారు. రెండు నెలలు తనింట్లో పనిచేసింది. "ఎక్కువ ముట్ట చెబుతానని మాట్సపెట్టి తనింట్లో పనికి కుదుర్చుకున్నాడు. గవరయ్య" అతన్ని చంపాలన్న నిశ్చయానికి పందలాదిగా వున్న కారణాలలో ఇదొకటి. కాయారు చీటీ ఇచ్చింది. చదువుకున్నాడు హరిశ్చంద్రుడు. అందులో ఇల్లా వుంది.

"నాకు జీవితంమీద మోహం మొత్తింది. చావడానికి నిశ్చయించుకున్నాను. నాకు నువ్వొక్కడివే స్నేహితుడవు గనుక ముందుగా చెప్పివేస్తున్నాను. దీనివల్ల నేను సుఖపడతాను; ముఖ్యంగా నువ్వు సుఖపడతావు. నీ దగ్గర గరళం వుందా! ఆ సీసా పంపు. నీ మేలు మరవను—బ్రతికున్నంతవరకూ."

ఇట్లు గవరయ్య.

చిన్న సీసాలో తేనెపోసి పంపించాడు హరిశ్చంద్రుడు

తను తలపెట్టిన హత్యాకాండ జరపే

కీ॥ శే॥ బుచ్చిబాబు

దానికి పీల్లేకుండా పోయింది. తన దగ్గర విషం సీసా వున్నట్లు "గవరయ్యకి ఎట్లా తెలిసిందో." నవ్వుకున్నాడు హరిశ్చంద్రుడు. గవరయ్య కొంతకాలం బ్రతకడమే మంచిది. అతను చచ్చిపోతే చంపేటందుకు ఇంకెవ్వరూ వుండరు తనకి. ఈ చంపాలన్న ఆలోచనలే అతనికి ప్రస్తుతం కాలక్షేపం."

తాయారు మళ్ళావొచ్చి మరో చీటి తెచ్చింది. అందులో ఇలా వుంది.

"మనిద్దరం కలిసి ఈ రాత్రి భోజనం చెయ్యాలి. ఇదే ఆఖరు భోజనం చెరువు గట్టున వైకుంఠపాళి ఆడుకుందాం ఆఖరు ఆట ఆరింటికిరా. ఆఖరు కోరిక. ఇట్లు గవరయ్య."

'సరే వస్తానని చెప్పు' అని తాయారుని పంపించాడు హరిశ్చంద్రుడు. మధ్యాహ్నం మూడైంది. గవరయ్య దగ్గరికి వెళ్ళేటందుకు ఇంకా మూడు గంటలు వ్యవధి వుంది. కాసేపు వెన్ను వాల్చారు హరిశ్చంద్రుడు. నిద్ర పట్టలేదు

గవరయ్య తనకంటె రెండేళ్ళు చిన్న ఇద్దరూ ఒకేబడి చేశారు. గవరయ్య తనకంటె ఏడాది సీనియర్: తనకంటె ఆరు రూపాయలు జీతం ఎక్కువ, తనకంటె ఎకరం భూమి ఎక్కువుంది. మనిషి మరో అంగుళం ఎత్తు తనకి ఆడపిల్లలు లేరు అతనికి ఇద్దరాడపిల్లలు. సంతానం ఇద్దరికీ సమానమే. అదో సుగుణం. గవరయ్య భార్య రాధ. తనకిస్తామని — వొచ్చారట — అబ్బే! ఇరవై ఏళ్ళనాటి మాట. రాధ బాగుంటుంది — ఆ రోజుల్లో తనకి నచ్చింది. ఆ సంబంధం కుదిరితే బాగుండుననుకున్నాడు దేవుడికి మొక్కుకున్నాడు. మరి ఏం తిరకాసొచ్చిందో తనకి తెలీదు అతని కప్పుడు పడిపోయిందో ఏమో. ఆ సంబంధం చెడిపోయింది. గవరయ్య రాధని చేసుకున్నాడు రాధ జుట్టు ఇంకా నెరవడంలేదు. తన భార్య ముగ్గుబుట్ట. పోనీ, గవరయ్య కూతురు 'కర్పూరవల్లి' — అదేం పేరో! వాళ్ళబ్బాయికి ఇవ్వొచ్చుగా — ఈడూ, జోడూ బాగుంటుంది. పైగా తను మనసుతో

---


చలం ఆడవాళ్ళను

చెడగొట్టాడా?

చూడండి పేజీ - 63

వియ్యమొందాడు గవరయ్య: ఈ మాత్రం పిల్ల తనకి దొరక్కపోతుందా! తనకి అంతే తన కొడుక్కి! కర్మకాలింది కాస్త పెల్లకన్నేమో! అంటుంది తన భార్య. ఉదయం రెండు గంటలు ఇద్దరూ బడిలో పాఠం చెబుతారు. గవరయ్య 'హెడ్డు'— తన చిన్నయ్య వోరు — అసిస్టెంటు. ఇద్దరి పొలాలు పక్కపక్కనే మధ్య గట్టం పెడల్పు గట్టూ, తను నడవకుండా వల్లేను పోస్తాడా! తనని అడిపోస్తాడు గవరయ్య. మళ్ళీ సాయంత్రం చెఱువు గట్టున వైకుంఠపాళికి రమ్మంటాడు. ఎప్పుడూ తనే వోడిపోతాడు. గవరయ్య నిచ్చెనలు ఎక్కుతుంటాడు తను పాము నోట్లో పడుతుంటాడు తను బీడీలు కాలిస్తే, గవరయ్య చుట్టలు మొదలెట్టాడు. తను మానేశాడు. గవరయ్య మానేశాడు. ఎందులోనూ తనకి ఆధిక్యం లేదు. గవరయ్య చస్తే, బడికి తాను హెడ్డు అవుతాడు. అదొక్కటే దారి. అందుకనే చంపడం. పాము నోట్లో పడుతున్నది తను. గరళంతో గవరయ్యని చంపడమే తగిన శాస్తి.

కాని తనే చస్తానని చీటి పంపాడు గవరయ్య ఏ మొచ్చింది? జీవితంమీద ఎందుకు మొహం మొత్తిందో? ఇదంతా నాటకం. రాత్రి భోజనానికి ఎందుకు పిలిచినట్లు? తనకి విషం పెట్టి చంపడానికి కదా?

నాలుగు నెలలుగా ఇద్దరికీ మాటలు లేవు. కరణం కూతురికి పరీక్షలో సున్నా మార్కులు వేశాడు హరిశ్చంద్రుడు. తను పళ్ళు నూరుకుని ఇరవై మార్కులిచ్చాడు గవరయ్య — కరణం దగ్గర అరటిగెల లంచం పుచ్చుకుని ఇది బైట పెట్టాడు తను. కాని ఏం లాభం? తన భార్య మునసబు కొడుకు దగ్గర చింతపండు తీసుకుంది. మార్కులెయిస్తానని దానికి దీనికి చెల్లు పొమ్మన్నాడు గవరయ్య. ఛీ ఛీ — వెధవ బ్రతుకు. చావడం మంచిది సీసా తీశాడు. విషం తాగితే తేలిపోతుంది? పెళ్ళాం, పిల్లలు— వాళ్ళ గతేంకాను? సీసా పంచెవాటికో పెట్టుకుని, పైన తువ్వాలు వేసుకుని గవరయ్య ఇంటికి బైలుదేరాడు హరిశ్చంద్రుడు.

హరిశ్చంద్రుడు వంద గజాలు నడిచాడు ఎదురుగా వొక మనిషి వస్తున్నట్లు అతను చూడనేలేదు. ఆ మనిషిది చామనచాయ: ఎదిగిన గడ్డం బాగా నెరిసింది మెడ కిందికి జారి గిరజాల జుట్టు; అక్కడక్కడ చినిగిన తెల్లచొక్కా; అద్దగు పంచెగూడా కట్టి పైన శాలువాలా కప్పుకున్న కండువా—అది జోళ్ళు లేకి వాలకం. హరిశ్చంద్రుణ్ణి దాటి, ఆ వ్యక్తి

వెనక్కి తిరిగి అడ్డంగా నుంచున్నాడు. అతన్ని తొలగించుకొని నడవబొయ్యాడు హరిశ్చంద్రుడు. భుజం పైన చెయ్యివేసి పిలిచాడు ఆ వ్యక్తి. కొత్త మొహం ఇదివరకెన్నడూ ఆ ఊళ్లో చూసిన మనిషి కాడు. రాత్రికి భోజనం ఏర్పాటు చెయ్యమన్నాడు అతన్ని తప్పించుకుని నడవబోయాడు కాని ఆ వ్యక్తి అటకాయించాడు వృద్ధుడు—బోసిగా నవ్వుతున్నాడు తెలుగు కాస్తంత తమిళయాసతో మాట్లాడతాడు. పేరు "తంబి"ట! మళయాళం, తెలుగు, కన్నడ తమిళభాష లొచ్చుట. జాటపాకట—దేశం చూసిరావాలని యాత్రకు బైలుదేరాడట.

ఏమన్నా ముచ్చట చెబితే, హరిద్వారంలో పెరుమాళ్ళకి అందజేస్తానన్నాడు. హరిశ్చంద్రుడికి ఓ భావం స్ఫురించింది. "ఈ ఊళ్ళో గవరయ్య అనే సంపన్నుడు, పెద్దమనిషి వున్నాడు. ఉదారుడు: ఆయన సతీమణి ఉత్తమురాలు అన్నపూర్ణాదేవి అక్కడికి వెళ్ళితే లాభిస్తుంది" అన్నాడు.

అక్కడి నుంచే వస్తున్నానన్నాడు "తంబి"—వికటంగా నవ్వుతూ. పైవరసలో ముందు పళ్లు రెండు లేవు. వికృతంగా ధ్వనించినా ఆ నవ్వు రోత పట్టదు—నవ్వుతుంటే ఇంకా చూడబుద్ధేస్తుంది.

"ఏం జరిగింది?"

ఈ ఊళ్లో దగ్గర్లోనే హరిశ్చంద్రుడనే సంస్కారి మర్యాదస్తుడు, జాలిగుండెగల ఆసామీ వున్నాడు. అక్కడికి వెళ్ళమన్నాడు. "అన్నాడు" తంబి

ఈ తంబిగాడు ముందుగా గవరయ్య ఇంటికి వెళ్ళినందుకు చిరాకువచ్చాడు హరిశ్చంద్రుడు. గవరయ్యనీ, తంబినీ ఇద్దరినీ కలిపి చంపెయ్యాలన్నంత కోపం వచ్చింది

తను సంస్కారా? మర్యాదస్తుడా? ఏం వేళాకోళంగా వుంది?" నువ్వేం పని చేస్తావు?" అని అడిగాడు తంబిని. చచ్చేదాకా బ్రతుకుతాను" అన్నాడు తంబి. వేరు పనీపాటా లేదు?"

తనకి పనంటే పడదట. కొందరు చేసేవారు, మరి కొందరు చేసిన దాన్ని చూసి విజువకట్టి ఆనందించేవారు — అన్నాడు తంబి

హరిశ్చంద్రుడికి మరో భావం స్ఫురించింది. అతని పెదవంచి చెవులో ఏదో చెప్పాడు. రైట్ — ఇంతేనా — అన్నాడు తంబి ఎగిరి గంతేశాడు. నవ్వాడు — తను రోజూ చేసే "పని ఇదే." అన్నాడు.

ఇంతలో గవరయ్య ఇంటికి చేరుకున్నాడు సజ్జనులతో ఆహ్వానించి, దొడ్డి

విర్మ ●

పైపు మండువాలోకి తీసికెళ్ళారు. గవరయ్య. ఒక పాత చాప తీసి, పరిచి కూర్చోమన్నాడు.

హరిశ్చంద్రుడు, గవరయ్య, ఒకరికేసి ఒకరు చూసుకున్నారు కాని మాటల్లేవు. తంబి స్వగతంలా చెప్పుకుపోతున్నాడు. తాను యాత్రికుడుట: ఎక్కడి కెళతాడో తెలీదుట: అసలెక్కడ నుంచి వొచ్చాడో కూడా తెలీదుట. రామేశ్వరంలో ఆలయం వర్ణిస్తున్నాడు. కన్యాకుమారిలో సూర్యోదయం సౌందర్యం గురించి చెప్పాడు. వర్ణిస్తుంటే అతని కళ్ళలో తడి మెరిసింది. మండువాచూరులో కంతలున్నాయి. ఆ కంతలోంచి, చివరి కిరణాలు అతని నుదుటమీద పడి తంబి మొహాన్ని వరింత వింతగా వెలిగించాయి — ఎఱుపు కాని ఇంకా ఎఱుపై వల్ల! పసుపు తడిసి ఇంకా పసుపైనట్లు!

శివసముద్రం జలపాతం. శ్రీరంగపట్నంలో టిప్పుసుల్తాన్ వంతెన గురించి చెబుతున్నాడు. పుదుచ్చేరికోట, అరవిందాశ్రమం, జీవాత్మ పరమాత్మలో ఐక్యం కావడం గురించి ప్రస్తావిస్తున్నాడు.

తినేదానికేం లేదా? అన్నాడు తంబి మధ్యలో ఆగి.

గవరయ్య పెద్దమ్మాయి అరిటాకులో అటుకులు తెచ్చి మంచినీళ్ళ బిందె, గ్లాసులు దగ్గరలో వుంచి వెళ్ళింది. ముగ్గురూ అటుకులకేసి చూస్తున్నారు. ఎవ్వరూ తినడం లేదు. వారిద్దరికీ పుచ్చుకోమన్నట్లు తల వంకించాడు తంబి. వాళ్ళేమి తినే యత్నం చెయ్యక పోవడం చూసి తినడం మొదలెట్టాడు. పైమీద గడ్డలేచి చీడముక్క తుడుచుకున్నాడు తంబి. విశ్వంలో పదార్థం అంతా ఒక ముద్దలా ఉండేదిట. అనంతంలో — చీవిడి ముద్దగాంటిసిట. అదే పరమాత్మట. ఉబుసుపోక వొక్కమారు చీవాడట పరమాత్మ. అది కోటానుకోట్ల ప్రాణులుగా మారిందిట.

ఈ సిద్ధాంతం గవరయ్యకి నచ్చినట్లుంది. "అందుకనే మనుషులంటే రోత. వచ్చిపోదామనిపిస్తుంది." అన్నాడు.

"నాకును" అన్నాడు హరిశ్చంద్రుడు. పోటీకోసం అన్నమాట కాని అది నిజంగా ఆ సమయంలో అనుకుంటున్నది కాదని అతనికి తెలుసు.

మనుషులంటే రోత అనకండి, ఏ వొక్క మనిషోనంటే రోత అనండి అన్నాడు తంబి: తప్పకుండా చచ్చిపోదాం — చావు విషయంలో మన నిర్ణయం

(మిగతా 29వ పేజీలో)

(18వ పేజీ తరువాయి)

అంటూ లేదు. కాని చనిపోయే ముందు, హిమాలయాలలో నందదేవి శిఖరం ఒక్కసారి చూసి ఆపైన చనిపోండి — అన్నాడు తంబి.

"అంత బాగుంటుందా?" అన్నాడు హరిశ్చంద్రుడు ఇంతలో గవరయ్య పెద్దమ్మాయి శేగలు తెచ్చింది తాయారు కత్తిపీట తెచ్చింది ముక్కలుగా చేసి తామరాకులో వేస్తోంది. తంబి గవరయ్య పెద్దమ్మాయికేసి చూ డు

అందం అనేది ఒక స్థితి — దానికి వ్యక్తిత్వం లేదన్నాడు. వివరించమన్నాడు గవరయ్య.

మీ అమ్మాయిని చూడండి — ఎంత అందంగా వుంది! ఆమె నుదురు పడమటి ఆకాశం - కళ్ళు - నక్షత్రాలు, శ్వాస తీస్తుంటే మెడలో నరాలు నీటి తీగెల — ఆమె హృదయం ప్రేమతో సముద్రంలా పొంగిపోతుంది యౌవనంలో ప్రాణి వొయ్యారం కంటే అందమైన దేముంది? నందాదేవిది నిత్యయౌవనం. సూర్యకిరణాలకి, కన్నీరొలికినట్లు శిఖరంనుండి మంచు జారుతుంటే, భారం తగ్గిందుకి మధురంగా కళ్ళు తుడుచుకున్న క్షణంలో నందాదేవికి చింతలేదు. తాను ఎందరెందరో స్త్రీలను చూశాడుట తంబి.

స్త్రీ సౌందర్యం వొకే క్రమం గలది. తనని శిఖరం పైకి తీసుకెళ్ళిందట— కింద పడేసిందట తను లేచి వొళ్ళు సర్దుకొని పక్కకు చూసేసరికి, సౌందర్యం ముసుగేసుకొని మూలుగుతోందిట. అందుకనే అతను పారిపోయి వొచ్చేశాడుట అంతకంటే గొప్ప సౌందర్యం దైవం. దాన్ని వెదుక్కుంటూ దేశయాత్రకి వెదుతున్నాడుట తంబి!

చుట్టముక్క కావాలన్నాడు. హరిశ్చంద్రుడు గవరయ్య వొకరి మొహాలొకరు చూసుకున్నారు తాయారుని పంపాడు గవరయ్య పుగాకు తీసుకురమ్మని.

"నేను కాల్చడం మానేశాను" అన్నాడు గవరయ్య. చాల పొరబాటన్నాడు తంబి దైవాన్ని తిలకించడానికి పుగాకు మంచి సాధనం అన్నాడు కిందికి చూశాడు అటుకులు లేవు — తనే తినేశాడు. అటుకులు కూడా చిట్టాలో వెయ్యండి. అంతరాత్మశోధనకు అదే పైన సాధనం అని సూచించాడు తంబి.

హరిశ్చంద్రుడికి నవ్వొచ్చింది.

నేను బీడీలు కాల్చేవాడిని — అతను మానేశాడని నేను మానేశాను" అన్నాడు.

"నా జోలెత్తకు. అని వారించాడు గవరయ్య.

"నీతో అనలేదు" అన్నాడు హరి

శ్చంద్రుడు. నిదానించమన్నాడు తంబి: "ఇప్పుడు మించిపోయింది లేదు. – హాయిగా మద్గురం పొగ పీలుద్దాం". అన్నాడు తంబి మీరు చుట్టలు కాల్చ కూడదు అన్నాడు. మీకు భార్యలున్నారు; ఆ వాసన గిట్టదు. మిమ్మల్ని అసహ్యించుకుంటారు – సిగరెట్లు త్రాగమన్నాడు.

"ఒక పాకెట్ తెప్పించేదా?"

హరిశ్చంద్రుడు "ఓ" అన్నాడు. డబ్బిమ్మన్నాడు తంబి. నా దగ్గర విషం త్రాగేటందుకు కూడా డబ్బు లేదు. అన్నాడు హరిశ్చంద్రుడు నేను ఇమ్మను అంటూ అతని చొక్కా జేబులో చెయ్యి పెట్టి తడిమాడు. అతను వారించబోయాడు. కొంత పెనుగులాట జరిగింది చొక్కా కింద పంచిమడతలోకి చెయ్యిపోనిచ్చి ఒక సీసా పైకి తీశాడు అదేమిటో తెలుసా?"

ఎవ్వరూ మాట్లాడలేదు.

"అది విషం జీవితంమీద విరక్తి పుట్టింది మరీదుర్భరమైనప్పుడు మింగుదామని ఎప్పుడూ దగ్గర పెట్టుకుంటాను." అన్నాడు హరిశ్చంద్రుడు. గవరయ్య విభ్రాంతిపోయి చూస్తున్నాడు.

ఆ సీసా తంబి తన కూడ కట్టు పంచి నొడిలో బిగించాడు. ఆ విషం తనకి అవసరం అన్నాడు. తను ఏకాకి. తన మృతివల్ల ఎవరూ చిక్కుపడరు. తనవల్ల లోకానికి ప్రయోజనమూ లేదు – కాని అందం చూసి ఆనందించే వారిసంఖ్య తగ్గుతుంది – ఇదొక్కటే నష్టం యాత్రలో అడుగడుక్కు "మీలాంటి మిత్రులు ఉంటారు" తటస్థపడి తిండికి లోటులేకుండా జరుగుతుంది. అది జరగని పక్షంలో విషం సీసా శరణు" అన్నాడు తంబి

గవరయ్యని సంబోధించాడు. "మీరు చచ్చిపోతామన్నారు – మార్గం ఆలోచించారా?" అన్నాడు తంబి

గవరయ్య జేబులోంచి ఒక సీసా తీశాడు. – "నవ్వొక్కటిదేనా ఏమిటి చచ్చేది మహా, – నేనూ చస్తాను" అన్నట్టుగా, హరిశ్చంద్రుడికి కేసిచూస్తూ.

"ఇదిగో గరళం" అన్నాడు గవరయ్య సీసా ముందుపెట్టి. అది విషం కాదని తెలుసు హరిశ్చంద్రుడికి. తాను మధ్యాహ్నం తాయాకులిచ్చి పంపిన తేనె సీసా.

"ఇట్లా తే – నేను త్రాగి చస్తాను" అని దాన్ని చటుక్కున లాక్కున్నాడు. మళ్ళా కొంత పెనుగులాట జరిగింది తంబి స్వాధీనం చేసుకున్నాడు ఆ సీసాని కుడి పైపున పంచి నొడిలో బిగించాడు".



[illegible] ●

తనకి విషం పోసాలి అవసరంట. హిమాలయాలలో కొందరు యోగులున్నారట — గరళంలో మరికొన్ని ద్రావకాలు కలిపి, ఏ లోహాన్నైనా బంగారంగా చేసెయ్యగలరట. అందుకని తనతో తీసుకుపోతా" నన్నాడు. విషం కాక త్రాగేటందుకు ఏమీ లేదా? అని అడిగాడు తంబి.

గవరయ్య లోపలికెళ్ళి గ్లాసులో మజ్జిగ తెచ్చాడు. మజ్జిగ త్రాగాడు తంబి. జీవితం అంటే ఏమని ప్రశ్నించాడు. ఎవ్వరూ సమాధానం చెప్పలేదు. అదొక్కటే సమాధానంలేని ప్రశ్న అన్నాడు. డాక్టరు దృష్టిలో హాస్పటల్ — లాయర్ దృష్టిలో కోర్టు గది. ఉపాధ్యాయుని దృష్టిలో పాఠశాల. న్యాయం దృష్టిలో జైలు — స్త్రీ దృష్టిలో తనని ఆటవాస్తువుగా చూసిన పురుషశాల, పురుషుడి దృష్టిలో పురిటి గది. విషంత్రాగి చావాలన్న వారి దృష్టిలో యుద్ధభూమి

మరి దైవదృష్టిలో? — దైవంలో ఐక్యంకావడంకోసం కొట్టుకునే గుండెకాయ. అది పగిలి ఐక్యవవుతుంది. అది జీవితం పగిలి ఐక్యం కానంతవరకూ యుద్ధభూమిగా, శ్మశానంగా వుంటుంది. ఆక్షణంలో తాము విషంత్రాగి వారిముందు మరణిస్తే పరస్పరం ద్వేషించుకుంటున్న వారిద్దరూ ఏకమై తనని హత్యగావించినట్లు నేరం మోపుతారు, దాన్నుండి తప్పించుకునేందుకు వారిద్దరూ ఏకమవుతారు ఎవరి గుండెకాయ పగిలినట్టు? ఏది ఎందులో ఐక్యమైనట్టు? జీవితం అంటే ఏది.

తాయారు పుగాకు తెచ్చింది. తంబి గబగబ చుట్టచుట్టి వెలిగించాడు మరి కొంచెం మజ్జిగ పుచ్చుకున్నాడు. మజ్జిగ లాభంలేదన్నాడు, మంచి "విషా" మైకం కలగజేసే ద్రావకం కావాలన్నాడు. అది పడితే చచిపోవాలన్న భావం రాదన్నాడు.

హరిశ్చంద్రుడు,గరవయ్య—వొకరితో వొకరు ఇద్దరూ కలిసి పంచుకోలేని భావంకలిగిన వారల్లే "తప్పు" అన్నట్టు సంజ్ఞచేసి, తమ అసమ్మతిని వెల్లడించారు తంబి అర్థమైందన్నట్టు నవ్వి, బైటికి పోయి పుచ్చుకుందాం పదండి అన్నాడు. ముగ్గురూ లేచారు వైకుంఠపాళి బల్ల, దీపం ఆటసామాను, తాయారు కప్పగించి చెఱువుగట్టు కేసి ప్రయాణమయ్యారు.

ఆకాశం అంచున పొగపొరకమ్మి నక్షత్రాలు మెరుస్తున్నాయి. ఏమిటో సిగ్గుపడట్టు వొంపు తిరిగి మేఘం వెనక వొత్తగిలింది. ఇరుప్రక్కలా చెట్లు, ఒకే బంతిలో తలంటుకోసం జుట్టువిరబోసు

ఉన్నట్టు, కదలక గుబురుగా అడ్డంగా నిలబడ్డాయి.

దూరంగా చెఱువుగట్టు—నిశ్చలంగా నీళ్ళు ఆవులించి నప్పుడు పేషలు బైట పడ్డట్టు రెండు మూడు పొడుగాటి కెరటాపు టంచులుగా వొడ్డుకు ప్రాకుతున్నాయి.

"మరి—డబ్బు" అన్నాడు తంబి.

"త్రాగుడికా? బాగుంది." అన్నాడు హరిశ్చంద్రుడు గవరయ్య కూడబలుక్కున్నట్టు.

"అందరం పుచ్చుకుందాం".

"ఇదో టాపైగా - రాత్రికి కూటికి లేదన్నావు."

అన్నాడు గరవయ్య.

అందులో "మజా" వర్ణించాడు తంబి అది చైతన్యరాహిత్యం— పరమాత్మలో ఐక్యం అవడంలాంటిది కృష్ణుడు వేయి మంది గోపికలతో జలక్రీడలు సల్పినట్లు తపస్సు ఫలించినట్లు నేపుల్స్ పట్నం చూసినట్లు ఎల్లోరాలో శిల్పసౌందర్యం తిలకించినట్లు, కజురాహోలో నగ్నసుందరి ప్రాణం తెచ్చుకుని ప్రాథేయపడినట్లు—— మీరింకా చూడలేదు: మీకర్మ వొకరి నొకరు ద్వేషించుకుంటూ, హత్య ఆత్మ హత్య, గావించుకుంటూ, మృత శిశువును కన్న పురిటిమంచాలల్లె తమకి జీవితం ఏంతెలుసు? దిల్వారాగుడి భువనేశ్వరం, గ్వాలియర్ కోట, లేపాక్షి బసవన్న ఎలిఫెంటాలో త్రిమూర్తి టిబెట్‌లో దాలైలామా ఆధ్యాత్మిక సంపద. రాజస్థానం ఆరవల్లో పులివేట స్విట్జర్‌లండ్‌లో సింపాన్ గుహగుండా రైలు ప్రయాణం అంతుందా ఈ అందానికి, ఈ అందానికి అవి సాధ్యంకావాలంటే కళ్ళుండాలి. చెవులుండాలి, కొట్టుకునే గుండెవుండాలి— ఇంద్రియాలు సజీవం కావాలి. ఒక సీసాలో అవన్నీ సజీవ మౌతాయి.

హరిశ్చంద్రుడు ఊహల్లో వూరేగుతున్నాడు. ఒక్కొక్క మాట ఒక్కొక్క చిత్రరుపాని కళ్ళముందు ప్రదర్శిస్తోంది- తంబి లేడు, గవరయ్య లేడు. తాయారు లేదు. భార్యలేదు. పీడిబడిలేదు. అసలు తనేలేడు. జగత్తులో మాయతననీడని తుడిచేసి నట్లయింది. అప్రయత్నంగా జేబులోంచి వొక నోటుతీసి అతనిచేతిలో పెట్టాడు.

"ఇంకేమీ అడగొద్దు"

తంబి వెళ్ళాడు—ఇప్పుడే వస్తానని తాయారు దీపం చెరువుగట్టున పాకాలో పెట్టింది. వైకుంఠ పాళీ బల్ల సిద్ధం చేసింది.

గవరయ్య తాయారుని పిలిచాడు.

"చూడు తంబి కూడా వెళ్ళి, ఏం

చేస్తున్నాడో, ఏపెడుతున్నాడో చూసిరా- అతనికి తెలీకుండా వెళ్ళు” అన్నాడు ఆమె వెళ్ళింది.

పాకలో దీపంచుట్టూ పురుగులు మూగాయి. రకరకాల కీటకాలు. వాటికేసి చూస్తున్నాడు. గవరయ్య ఇదివర కెన్నడూ అట్లా పరిశీలించలేదు పురుగులు దీపంచుట్టూ వొకక్రమంలో తిరుగు తున్నాయి.-లెక్కల పుస్తకంలో బొమ్మ లకి మల్లే. సున్నాలుగా తిరుగుతున్నాయి అవి వెలుగును తింటాయా? అది అన్వే షణా? ఎందుకు అట్లా తిరుగుతాయి? తంబి సమాధానం ఏమిటో?

గడ్డిలో కూర్చున్నాడు చల్లగా మెత్త గా తగుల్తోంది. చెయ్యిజాచి, వేళ్ళసందు ల్లోంచే చందమామకేసి చూస్తున్నాడు. నక్షత్రాలు లెక్కపెడుతున్నాడు. చెఱువు లో కెరటం ఆకృతి చూస్తున్నాడు దూరంగా వొక్కచేప ఎగిరిపడింది. తన గుండెలు కొట్టుకోవడం తెలుస్తోంది. తను మరో ప్రాణమయ్యాడు.

దూరంగా- మూడు గజాల దూరంలో హరిశ్చంద్రుడు, పాకదగ్గర పాతిన వెదర్బాకొయ్యకి వెన్ను ఆనించి చెట్లకేసి చూస్తున్నాడు. అతని మనస్సులో స్థలాలు దృశ్యాలు, స్థూలంగా మారినట్లు, ఆలో చన ఘనీభవించినట్లు విశ్చలుడై కూర్చు న్నారు. గాలికికూడా కదలని చెట్లు ప్రేమకి కూడా చలించని హృదయం — కళ్ళంట నీరు స్రోసుకొస్తుంది. చెఱువులో పిల్ల కెరటంలా. ఎందుకు? శిథిలాలయంలో స్తంభాలల్లే. అంతదగ్గరగా కలవక రాళ్ళుగా మారిన జిజ్ఞాసా వర్షపుధారల్లో ఆలావుండి పోయ్యారు.

వైకుంఠపాళా? విషమా? మృత్యువా అరగంట-గంట-గంటన్నర.

తాయారొచ్చింది.

"బస్సెక్కి-వుడాయించాడండీ" అంది

పాకలో దీపం వొక్కసారి పెద్దదయి ఆరింది - చుట్టూరోదిస్తున్నా పురుగు లయ తప్పితప్ మని చప్పుడుచేసి చల్లా చెదరై నాయి. తాయారు దీపం తీసుకొని వెళ్ళింది. తొందరగా నడుస్తుంది, చీకట్లో మాయమైంది.

హరిశ్చంద్రుడూ గవరయ్య ఆటుకేసి చూస్తున్నారు వారిచూపులు కలిశాయి. ఒక్కొక్క అడుగు ముందుకివేస్తున్నారు. దగ్గరకొచ్చేశారు. ఒకరి బుజాల్పైన వొకరు తలలు ఆనిచ్చి, గట్టిగా కౌగలించుకొని అర్థంలేని కేకవేశారు. అది ఏకుపుగా పరిణమించింది. కన్నీరు సన్నగిల్లింది, నిల్చింది. ఎక్కడనుండో గాని సణుగుతూ చెట్లని లేపుతూ, నీటిని చక్కలి గింతలు పెడుతూ వారిని కదిపి

కవ్వించి ఏకంచేస్తూ వీస్తుంది.

మేఘం తెల్లబడి, విడి చందమామని బైటపడేసింది. నక్షత్రాలు స్ఫుటంగా నిద్రమంది లేచినట్లుగా మెరుస్తున్నాయి. ప్రకృతి సంతోషముతో మూలుగుతుంది.

వారిద్దరూ పట్లు వదిలేశారు-వొకరి మొహం కేసి వొకరు చూడలేక చూస్తూ మధ్యనిలిపి, తిరిగి చూసి, చూడవట్లు చూసి, చూస్తూ నిలబడ్డారు. కూర్చున్నారు. నవ్వుతున్నారు ఎండిన ఆకులు గాలిగిలిగింతలకి తట్టుకోలేక త్రుళ్ళిపడుతున్నాయి. చెఱువునీరు, ప్రేమికుల జంటలుగా కెరటాలై గట్టుని పీడిస్తున్నాయి.

తిరణాల వెళ్ళినప్పుడు పాముల వాడి దగ్గర విషానికి మందుకొందామను కున్నాను. కబుర్లు చెబుతూ, భలాన ఆయన విషంకొన్నట్టు చెప్పాడు. నన్ను చంపుదామనే! నేను అందుకే కొన్నాప్పా"
అన్నాడు గవరయ్య.

చావడానికి విషం కావాలని తాయారును పంపావుగా-అప్పుడే గ్రహించాను. అన్నాడు హరిశ్చంద్రుడు

తంబి కిచ్చింది. విషంపీసాతాడు. దాన్ని వేరేభద్రంగా దాచాను వాడికిచ్చింది తేనెపీసా. ఇంటికి వెళ్ళగానే పారెయ్యాలి అన్నాడు గవరయ్య.

"నిన్ను చావదన్నమని తంబికి ఇచ్చాను." అన్నాడు హరిశ్చంద్రుడు.

"పిదగ్గజాలాగాడు! ఆవనే నిన్ను చేస్తాన పినాదగ్గర కొంతలాగి నీఇంటి కేసిబైలుదేరాడు భలేకిలాడివాడే."

ఏమిటో తంబిగాడి కబుర్లు ధోరణి విన్నాక, నాలో మార్పొచ్చింది. మనం ఎంత, మన పట్టింపులు స్పర్ధలు ఎంత అనిపించింది. చూడవల్సింది చెయ్యవల్సింది ఎంతోవుంది. మనం ఎప్పుడూ ఇలాగేవుందాం."

"త్రాగుడు మాత్రంవొద్దు --- మా ఆవిడ చంపేస్తుంది." అన్నాడు గవరయ్య.

ఇంతలో తాయారు దీపం వెలిగించి తెచ్చింది.

"అమ్మగారు చప్పున భోజనాని రమ్మన్నారండి" అంది. వారికళ్ళల్లో తడి పెదవులపై చిరునవ్వుచూచి ఆశ్చర్య పడింది తాయారు. తనెన్నడూ ఎరగని సంతృప్తి ఆమెకళ్ళని వెలిగించింది.

"ఈపూట మా ఇంట్లోనే భోజనం" అన్నాడు గరవయ్య.

"మాఆవిడ చంపేస్తుంది"

"నేను మాఆవిడ తోడొస్తాంగా"-
నడుచుకుంటూ వెళ్ళారు ముగ్గురూ.

(ఆదర్శ గ్రంథమండలి వారి సౌజన్యంతో)